బాధిత కుటుంబానికి పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, ఫిబ్రవరి 25 : మండలంలోని శేరిపల్లి(హెచ్) గ్రామానికి బీఆర్‌ఎస్ నాయకుడు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ మందడి నర్సింహారెడ్డి తల్లి శాంతమ్మ(95) శనివారం రాత్రి మృతి చెందింది. ఆదివారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

ఊట్కూరులో ఉచిత వైద్య శిబిరం

ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ గీత

ఊట్కూర్, ఫిబ్రవరి 25 : మండలకేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం నారాయణపేట గీత దవాఖాన ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీత, శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ విశ్వనాథ్, యూరాలజిస్టు వివేకానంద పాల్గొని స్త్రీ సంబంధిత, కిడ్నీ, మూత్ర సంబంధిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. మొత్తం 280 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మణె మ్మ, నాయకులు రాంరెడ్డి, యజ్ఞేశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి ఉన్నారు.

పేద విద్యార్థికి ఆర్థికసాయం

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 25 : జిల్లా కేంద్రంలోని మానేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఎంబీబీఎస్, ఐఐటీసీలో సీటు సంపాదించిన రమ్య, సౌమ్య విద్యార్థులకు రూ.లక్ష ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు చంద్రశేఖరాచారి, వెంకటేశ్‌చారి పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

- ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు : కలశాన్ని అందజేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు, ఫిబ్రవరి 25 : జిల్లా కేంద్రంలోని సింహగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి తెల్లవారుజామున సుప్రభాత సేవ, అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేశారు. బ్రహ్మోత్సవాలకు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరై స్వామికి కలషాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 108 కలశాలకు అర్చకులు వేదమంత్రాలతో పూజలు చేశారు.

బాడీబిల్డింగ్ పోటీలు ప్రారంభం..

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 25 : గతంలో బాడీబిల్డింగ్ పోటీలు ఫంక్షన్‌హాల్స్‌లో జరిగేవని, కేసీఆర్ సర్కార్‌లో పదేండ్లలోనే పాలమూరును క్రీడల్లో అన్నివిధాలా అభివృద్ధి చేశామని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో షఫీసామి బాడీబిల్డింగ్ మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డింగ్ పోటీలు ప్రారంభించారు.

ఉత్సాహంగా శకటోత్సవం

జడ్చర్ల, ఫిబ్రవరి 25 : జడ్చర్ల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శకటోత్సవం(బండ్లు) నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్లతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన ప్రజలు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. గోవింద నామస్మరణతో జాతర ప్రాంగణం మార్మోగింది. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సీఐ ఆదిరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

నారాయణపేట మండలంలో..

నారాయణపేట రూరల్, ఫిబ్రవరి 25 : మండలంలోని ఎక్లాస్‌పూర్ తిమ్మప్పస్వామి జాతరను ఆదివారం వైభవంగా నిర్వహించారు. భక్తుల కోలాహలం మధ్య రథోత్సవం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై రథాన్ని లాగారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

మరికల్‌లో..

మరికల్, ఫిబ్రవరి 25 : మండలంలోని ఎక్లాస్‌పూర్ స్టేజీ వద్ద వెలిసిన లక్ష్మీనర్సింహ్మాస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాభిషేకం, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

జడ్చర్ల : వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

పెండింగ్ పనులు పూర్తి చేస్తాం

ప్రజలతో మాట్లాడుతున్న వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ అర్బన్, ఫిబ్రవరి 25 : సంగంబండ రిజర్వాయర్ లెఫ్ట్ కెనాల్ పనులు త్వరలోనే చేపట్టి మక్తల్, మాగనూరు మండలాలకు తాగు, సాగునీరు అందిస్తామని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో వారు పూజలు చేసి లెఫ్ట్ కెనాల్ కోసం తొలగించాల్సిన బండను పరిశీలించారు. రిజర్వాయర్ ముంపు గ్రామాల బాధితులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లెఫ్ట్ కెనాల్‌ను పూర్తి చేస్తే మక్తల్, మాగనూరు మండలాల్లోని 9గ్రామాల్లో 20వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.

న్యాయం చేయాలి

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 25 : భారత్‌మాల రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయి న వారికి న్యాయం చేయాలని ఆ దివారం సీడబ్ల్యూసీ మెంబర్ వంశీచందర్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీహరికి బాధితులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రామలింగం, ప్రసాద్, నర్సింహులు, వెంకటప్ప, శేఖర్ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే అందరికీ న్యాయం

- ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

ప్రహరీని ప్రారంభిస్తున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఫిబ్రవరి 25 : బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ అన్ని సామాజిక వర్గాలకు సమానంగా న్యాయం చేసేవారని, అప్పుడే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరిగినట్లు మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. చిన్నచింతకుంట మండలం ఉంద్యాల గ్రామంలో రూ.5లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన ఎంబీహెర్మోన్ చర్చి ప్రహరీని ఆదివారం ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్‌లో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు రూపొందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేసి వారి ఆర్థికాభివృద్ధికి తోడయ్యారని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో అత్యధిక పార్లమెంట్ స్థానాలు బీఆర్‌ఎస్ పార్టీనే గెలుస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఉర్దూఘర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 25 : ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఉర్దూఘర్‌ను ఆయన మైనారిటీలతో కలిసి పరిశీలించారు. అంతకుముందు వీరన్నపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆయన వెంట నాయకులు సిరాజ్‌ఖాద్రీ, సాదుల్లా, హనీఫ్, ముస్లింలు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

శాఖాపూర్‌లో పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 25 : మండల కేంద్రంతోపాటు కాటవరం, తిమ్మాయిపల్లి, శాఖాపూర్ తదితర గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణానికి దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్‌రెడ్డి ఆదివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గానికి అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి తీసుకొస్తానని, గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, కొండా జగదీశ్వర్, విజయ్‌మోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, శివకుమార్, రాములు, బుచ్చన్నగౌడ్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, ఫిబ్రవరి 25 : గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులను అందిస్తోందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు యజ్ఞేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాగిరెడ్డిపల్లిలో ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను భూమిపూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ప్లాట్లు కొనబడును
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంప్, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

WANTED
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311956-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

బాలికలు క్రీడల్లోనూ రాణించాలి

- నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట : మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట, ఫిబ్రవరి 25 : బాలికలు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని మినీ స్టేడియంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో యువజన క్రీడాశాఖ సహకారంతో బేటీ బచావో బేటీ పడావో పథకంలో భాగంగా బడి బయటి, ఓపెన్ స్కూల్‌లో చదువుతున్న బాలికలకు జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై పోటీలను ప్రా రంభించి మాట్లాడారు. చదువుకుంటేనే సాధికారత సాధించగలమన్నారు. క్రీడల్లోనూ బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ హరినారాయణ భట్టడ్, డీవైఎస్‌వో వెంకటేశ్, కౌన్సిలర్ సలీం, మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

నారాయణపేట, ఫిబ్రవరి 25 : దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కాశప్ప దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా. పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఖతాల్, బాబు, పెంటయ్య, రంగయ్య, కృష్ణ, బాలరాజు, నారాయణరెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", " ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

1 **రుణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా:** 1) **M/s A-1 కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్,** F.No. G-1, 6-3-1104, ప్రియా సర్పాస్ అపార్ట్‌మెంట్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ. **రుణగ్రహీత: 2) శ్రీమతి బొల్లు హైమావతి, డైరెక్టర్ భర్త శ్రీ బి. శ్రీనివాస రావు,** G-3, వశిష్ఠ అపార్ట్‌మెంట్స్, కొత్తపేట్, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155. **3) శ్రీమతి దువ్వూరు వరిజ, డైరెక్టర్, భర్త శ్రీ డి. సుబ్బరామిరెడ్డి,** ఇం.నం. 36, సంతోష్ నగర్, మెహిదీపట్నం, హైదరాబాద్-500028. **హామీదారు: 4) శ్రీ కొలను శ్రీనివాస్ రెడ్డి, తండ్రి శ్రీ తులసిరెడ్డి (లేట్),** ఇం.నం. 1-2-47/4 & 5, నిజాంపేట్ రోడ్, నిజాంపేట్ గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం, ఆర్.ఆర్.జిల్లా, హైదరాబాద్-500090. **5) శ్రీ బొల్లబోయిన శేఖర్, తండ్రి శ్రీ బి. ముత్యాలు,** ఇం.నం.3-83/1/A/2/1, గోకుల్ నివాస్ అపార్ట్‌మెంట్, నిజాంపేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500090.
స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 30-11-2023 నాటికి **రూ. 8,04,96,145.59పై.** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
ఆస్తి నం.1: తెలంగాణ రాష్ట్రం, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల గ్రామం & గ్రామ పంచాయతీ వద్దగల ఎ.1.04 గుంటలు (ఎ.5.37 గుంటల మొత్తంలో) విస్తీర్ణం, సర్వే నం. 453/Aలో భూమి యావత్తూ మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఉద్దండపూర్ రోడ్ మరియు నందిని గ్రీన్ హౌస్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, దక్షిణం: శాంతయ్య భూమి, తూర్పు: ఖదీర్ భూమి, పడమర: భూ యజమానుల మిగిలిన భూమి మరియు నందిని గ్రీన్ హౌస్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్.
రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 13432/2015, తేది: 09-11-2025 @ SRO మహబూబ్‌నగర్
GPS కో-ఆర్డినేట్స్ : 17.438863, 78.58225
రిజర్వు ధర: రూ.1,99,50,000/- బయానా: రూ.19,95,000/- బిడ్ పెంపుదల: రూ. 1,99,500/-
తేది: 22.02.2024 **తదుపరి వివరాలకు సంప్రదించండి: 9885333877**

2 **రుణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా:** 1) **M/s నందిని గ్రీన్ హౌస్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్లాట్ నం. 14, ఫేజ్-III, మధురానగర్, ప్రగతినగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-72. **రుణగ్రహీత: 2) శ్రీమతి ప్రభావతి,** ఇం.నం. 2-62/F14, లక్ష్మీసాయి ఎన్‌క్లేవ్, మధురానగర్ కాలనీ, నిజాంపేట్ గ్రామం, హైదరాబాద్-500072. **3) శ్రీ బత్తిని వెంకటేశ్వర్లు,** ఇం.నం. 2-62/F14, లక్ష్మీసాయి ఎన్‌క్లేవ్, మధురానగర్ కాలనీ, నిజాంపేట్ గ్రామం, హైదరాబాద్-500072. **హామీదారు: 4) శ్రీ ఎస్. శంకర్ రెడ్డి, తండ్రి ఎస్. ఎల్లారెడ్డి,** ఇం.నం. 1-2-33/28/A, ప్లాట్ నం. 46, ప్రశాంత్‌నగర్, నిజాంపేట్, హైదరాబాద్-500072.
స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 30-11-2023 నాటికి **రూ. 6,43,98,325.12పై.** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
ఆస్తి నం.1: తెలంగాణ-509301, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల గ్రామం & మండలం, ఉద్దండపూర్ రోడ్ వద్దగల 19587.65 చ.అడుగుల మొత్తం విస్తీర్ణంతో స్టోరేజ్ హౌస్‌తో కోల్డ్ స్టోరేజ్ బిల్డింగ్ మరియు ఎ.1.02 గుంటలు లేదా 1.625 ఎకరాల విస్తీర్ణం, సర్వే నం. 453/aలో భూమి యావత్తూ. **సరిహద్దులు: గత వాల్యూయేషన్ ప్రకారం సరిహద్దులు:** ఉత్తరం: రోడ్డు & భూ యజమానుల మిగిలిన భూమి, దక్షిణం: A-1 కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్, తూర్పు: A-1 కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్, పడమర: భూ యజమానుల మిగిలిన భూమి. **వాస్తవాల ప్రకారం:** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పాక్షికంగా నిర్మించిన కోల్డ్ స్టోరేజ్, తూర్పు: పోరుగువారి ఖాళీ భూమి, పడమర: పోరుగువారి ఖాళీ భూమి.
రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 13433/2015, తేది: 19-11-2015 @ SRO మహబూబ్‌నగర్ (1413)
GPS కో-ఆర్డినేట్స్ : 16.783091, 78.129317
రిజర్వు ధర: రూ.2,68,50,000/- బయానా: రూ. 26,85,000/- బిడ్ పెంపుదల: రూ. 2,68,500/-
తేది: 22.02.2024 **తదుపరి వివరాలకు సంప్రదించండి: 9885333877**

ఇ-వేలం తేది మరియు సమయం: 14.03.2024న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య
(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌సైట్ : www.mstcecommerce.com
బయానా దాఖలు కొరకు ఆఖరి తేది ఇ-వేలం సమయం వరకు
పై ఆస్తుల తనిఖీ తేది & సమయం: 02.03.2024న మ॥ 01.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు **https:"www.unionbankofindia.co.in, https:"www.mstcecommerce.com/ auctionhome/ ibapi/index.jsp"**లో ఏర్పాటు చేయబడిన లింక్ చూడగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: **https:" www.mstcecommerce.com/ auctionhome/ibapi/index.jsp".** ఆసక్తిగల బిడ్డరు **అధీకృత అధికారులు,** 249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, SR నగర్, హైదరాబాద్-500 038, తెలంగాణ వారిని సంప్రదించవచ్చును. మొబైల్ నం. **9391315006, 9849365426**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.**

సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.కోటీ 57లక్షలు

కోయిలకొండ, ఫిబ్రవరి 25 : కోయిలకొండ మండలంలోని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఉపాధి నిధులు రూ. కోటీ57లక్షల నిధులు మంజూరైనట్లు ఎంపీడీవో కాళప్ప వెల్లడించారు. కోయిలకొండకు రూ.25లక్షలు, కొత్లాబాద్‌కు రూ.5లక్షలు, మల్లాపూర్‌కు రూ.2లక్షలు, సూరారానికి రూ.4లక్షలు, లింగాల్‌చేడ్‌కు రూ.లక్ష, లింగుపల్లికి రూ.3లక్షలు, బూర్గుపల్లికి రూ.3లక్షలు, నల్లవెల్లికి రూ.2లక్షలు, ఖాజీపూర్‌కు రూ.2లక్షలు, తిర్మలంపల్లి రూ.2లక్షలు, చంద్రాసుపల్లి రూ.3లక్షలు, అనంతాపూర్‌కి రూ.2లక్షలు, హోబ్యానాయక్‌తండాకు రూ.2లక్షలు, కానాయపల్లికి రూ.3లక్షలు, అభంగపట్నానికి రూ. 5లక్షలు, గార్లపాడ్‌కు రూ.4లక్షలు, దమాయపల్లికి రూ.3లక్షలు, రాంపూర్‌కు రూ.4 లక్షలు, పారుపల్లికి రూ.5లక్షలు, మల్కాపూర్‌కు రూ.5లక్షలు, సోమ్లానాయక్ తండాకు రూ.2లక్షలు, కేశ్వాపూర్‌కు రూ.2లక్షలు, రాజీవ్‌నాయక్‌తండాకు రూ.3లక్షలు, పెర్కివీడ్‌కు రూ.4లక్షలు, మణికొండకు రూ.5లక్షలు, వీరంపల్లికి రూ.3లక్షలు, ఆచార్యపూర్‌కు రూ.3లక్షలు, ఇబ్రహీంనగర్‌కు రూ.4లక్షలు, పల్లుతండాకు రూ.2లక్షలు, జమాల్‌పూర్‌కు రూ.2లక్షలు, చింతల్‌తండాకు రూ.2లక్షలు, మోదీపూర్‌కు రూ.2లక్షలు మంజూరుయ్యాయన్నారు. అలాగే అంకిళ్లకు రూ.3లక్షలు, రా జీవ్ గాంధీతండాకు రూ.3లక్షలు, ఆ య్యావారిపల్లికి రూ 2లక్షలు, చందాపూర్‌కు రూ.2లక్షలు, సంగనోనిపల్లికి రూ.3 లక్షలు, ఎల్లారెడ్డిపల్లికి రూ.3లక్షలు, ఉబ్బలిడితండాకు రూ.3లక్షలు, కా నుగుబండతండాకు రూ3లక్షలు, వింజామూర్‌కు రూ.5లక్షలు, నక్కవానికుంటతండాకు రూ.5లక్షలు, రామన్నపల్లితండాకు రూ. 2లక్షలు, శేరివెంకటాపూర్‌కు రూ.2లక్షలు మంజూరయ్యాయన్నారు.

పేరెంట్స్ స్పోర్ట్స్ ఫెస్ట్



పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు

పాలమూరు, ఫిబ్రవరి 25 : జిల్లా కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులకు పేరెంట్స్ స్పోర్ట్స్ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మమత, వైస్ ప్రిన్సిపాల్ నరేశ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆందోళన

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 25 : జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్‌లోని ఎవ్రటోజన్ ఫార్మా కంపెనీలో పనిచేస్తున్న చంద్రశేఖర్ అనే ఉద్యోగి రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ప్రమాదవశాత్తు చనిపోయిన చంద్రశేఖర్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం కంపెనీ ఎదుట ఆందోళన నిర్వహించి బాధిత కుటుంబానికి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. దాదాపు గంటపాటు కొనసాగిన ఆందోళనతో కంపెనీ ప్రతినిధులు అక్కడికి చేరుకొని ధర్నా చేస్తున్న వారితో మాట్లాడారు. మృతుడి కుటుంబానికి తమ వంతు పరిహారం అందిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలో విద్యార్థి ప్రతిభ

దేవరకద్ర, ఫిబ్రవరి 25 : రాష్ట్ర స్థాయిలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన డ్రాయింగ్ పోటీలో డోకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12న రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించాగా పాఠశాల విద్యార్థి సాయితేజ గెలుపొందడంతో ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవం రోజున నిర్వహిం చే కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులచే గెలుపొందిన విద్యార్థికి బహుమతి అందిస్తామని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి టోర్నీలో సత్తాచాటాలి

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 25 : రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీలో విజేతగా నిలువాలని కబడ్డీ సంఘం జిల్లా కార్యదర్శి కురుమూర్తి అన్నారు. నల్లగొండలో మార్చి 2 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ టోర్నీలో పాల్గొనే జిల్లా పురుషుల జట్ల ఎంపికలను ఆదివారం స్థానిక స్టేడియం మైదానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.

కార్యక్రమంలో రామచంద్రయ్య, శ్రీహరి, శ్యాంసన్, నర్సింహులు, సూర్యప్రకాశ్, నర్సింహులు, రాజవర్ధన్‌రెడ్డి, మల్లేశ్, గణేశ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

'టెన్త్' విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

పాలమూరు, ఫిబ్రవరి 25 : మహబూబ్‌నగర్ డ్రీం ఫోర్స్ ఫౌండేషన్, ఏపీజే అబ్దుల్‌కలాం సైన్స్ ల్యాబ్ ఆధ్వర్యంలో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ హాజరై మాట్లాడారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో చదువుపై దృష్టి సారించాలని సూచించారు. 400మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌కు హాజరుకాగా, ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు.

మహిళ ఆత్మహత్య

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 25 : మున్సిపాలిటీలోని 21వ వార్డులో మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం చోటుచేసుకున్నది. పాతబజార్‌లో నివాసముంటున్న లక్ష్మి(35) ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకున్నది. స్థానికులు గుర్తించి 108కు సమాచారమిచ్చారు. సిబ్బంది వచ్చి పరీక్షించగా, అప్పటికే మహిళ మృతిచెందింది. ఈ విషయమై సీఐ ఆదిరెడ్డిని వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.

30 గొర్రెలు అపహరణ

మాగనూరు, ఫిబ్రవరి 25 : మండలంలోని నేరెడుగం శివారులో 30గొర్రెల చోరీ అయినట్లు ఎస్సై మహ్మద్ అబ్దుల్ ఖాదర్ ఆదివారం తెలిపారు. ఉజ్జెల్లికి చెందిన కురువ ఎల్లప్ప నేరెడుగం శివారులో శనివారం రాత్రి 250 గొర్రెలమందతో ఉన్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు 30గొర్రెలు దొంగిలించినట్లు ఎస్సై తెలిపారు.

రేపు వైద్యశిబిరం

నవాబ్‌పేట, ఫిబ్రవరి 25 : మండలంలోని యన్మన్‌గండ్లలో ఎస్వీఎస్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు కోస్గి వెంకటయ్య ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉదయం 9గంటల నుంచి వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కోడిపందెం స్థావరంపై దాడులు

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 25 : కోడి పందెం ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ లాల్‌సింగ్ ఆదివారం తెలిపారు. మక్తల్ మండలం కాట్రేపల్లి శివారులో శనివారం రాత్రి ఏడుగురు వ్యక్తులు కోడిపందెం ఆడుతుండగా దాడులు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుంచి 4 కోడి పుంజులు, 9 కత్తులు, సెల్‌ఫోన్లు, బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

పరుగుపందెంలో మెడల్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 25 : హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన రవికుమార్ 400 మీటర్ల పరుగుపందెంలో బ్రౌంజ్ మెడల్ సాధించాడు. ద్రోణాచారి అవార్డు గ్రహీత నాగపూర్ రమేశ్‌చే మెడల్ అందుకున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, ఫిబ్రవరి 25 : 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి హైదరాబాద్‌లోని రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌లో ఒకటో తరగతిలో ప్రవేశానికి షెడ్యూల్డ్ కులానికి చెందిన విద్యార్థుల నుం చి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి కన్యాకుమారి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు 1-6-2017 తర్వాత 31-5-20 18లోపు జన్మించి ఉండాలన్నారు. దరఖాస్తు తోపాటు పుట్టిన తేదీ, కుల, ఆదాయ, రేషన్ కార్డు, ఆధార్‌కార్డు ధ్రువపత్రాలతో మార్చి 12లోపు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. మార్చి 15న కలెక్టరేట్‌లో లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తామని, వివరాల కు 9885785175ను సంప్రదించాలన్నారు.

డీఎంహెచ్‌వోకు మెమో జారీ

ఊట్కూర్, ఫిబ్రవరి 25 : జిల్లా వైద్యశాఖ అధికారికి రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ నుంచి మెమో జారీ చేశారని సహ చట్టం పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షుడు నర్సింహ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో గతేడాది 2023 నుంచి నిర్వహించిన సదరం క్యాంప్‌ల వివరాలు, జిల్లావ్యాప్తంగా సదరం సర్టిఫికెట్లు పొందిన లబ్ధిదారుల వివరాల సమాచారం కోరుతూ సహ చట్టం ద్వారా దరఖాస్తు చేసిన తనకు జిల్లా వైద్యశాఖ అధికారి సమాచారం ఇవ్వలేదన్నారు.

మీసేవా ఫ్రాంచైజీ పరీక్ష

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 25 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం మీసేవా కొత్త ఫ్రాంచైజీ పోస్టు కోసం పరీక్ష నిర్వహించారు. మొత్తం 315 మంది హాజరయ్యారు.

31 గుడ్లు పెట్టిన పాము

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 25 : జడ్చర్ల పట్టణంలోని ఓ ఇంట్లోకి వచ్చిన నీరుకట్ట పామును శనివారం బీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-3 వలంటీర్లు పట్టుకొని కాలేజీలోని బయోడైవర్సిటీ రీసెర్చ్ సెంటర్‌లో భద్రపరిచారు. ఈ క్రమంలో ఒకే రోజు 31 గుడ్లను పెట్టినట్లు డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సదాశివయ్య తెలిపారు. కళాశాలలో గుడ్లు భద్రపరిచేందుకు అవసరమైన సదుపాయాలు లేనందునా హైదరాబాద్‌లోని ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సొసైటీకి పంపిస్తున్నట్లు వెల్లడించారు.